మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన మున్నూరు కాపులు

మధిర జూన్ 11, వుదయం ప్రతినిధి: మధిర మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలను చేపట్టిన శామ్యూల్ బెనటిక్ ఇజ్రాయిల్ పాల్ ని మధిర నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన మధిర మున్నూరు కాపు నియోజకవర్గ నాయకులు కలసి వారిని పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం మున్నూరు కాపు నాయకులు మాట్లాడుతూ నూతనంగా మున్సిపల్ బాధితులను స్వీకరించిన శ్యామ్యూల్ బెనటిక్ ఇజ్రాయిల్ పాల్ నూతన బాధ్యతలు చేపట్టిన కమిషనర్ కు మున్నూరు కాపు తరఫున అభినందనలు తెలిపినారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందు తీసుకుని వెళ్లాలని మంచి మున్సిపాలి అధికారిగా మున్సిపాలిటీ ప్రజలు అభిమానం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ మధిర టౌన్ అధ్యక్షులు నీలం వెంకటేశ్వర్లు,మండల సెక్రెటరీ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు,టౌన్ సెక్రెటరీ దేవిశెట్టి కృష్ణ,వీరంశెట్టి సీతారాములు,లంకె మల్ల నాగేశ్వరరావు,మత్తి నాగేశ్వరావు రామిశెట్టి శ్రీనివాసరావు,కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు,కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు,వీరంశెట్టి కాళేశ్వరరావు,చెన్నం స్వామి ఇల్లూరీ నవీన్ మధిర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరువీధుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

చర్ల జూన్ 11.06.2026(వుదయం ప్రతినిధి) ?చర్ల పీహెచ్‌సీ తనిఖీలో భాగంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శ్రీధర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. గురువారం ఆయన చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా సందర్శించి, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. ?ఈ సందర్భంగా డా. శ్రీధర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమైన ఆదేశాలు సూచనలు చేశారు. ఫ్రైడే – డ్రైడే పాటించాలి: ప్రతి శుక్రవారం నిర్వహించే 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమం ద్వారా ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల నివారణ చర్యలు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలకు, వారి కుటుంబ సభ్యులకు సాధారణ ప్రసవాల (నార్మల్ డెలివరీలు) ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. వరద ముప్పుపై అప్రమత్తత: వర్షాకాలంలో వరదలు సంభవించే అవకాశం ఉన్నందున అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. హారిక, ఆర్‌బీఎస్‌కే వైద్యులు డా. సందీప్, డా. జ్ఞానస్ఫూర్తి, హోమియోపతి వైద్యురాలు డా. పూజ, డీపీఎంఓ పాయం శ్రీనివాసరావు, సీహెచ్ఓ రామలక్ష్మి,సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెచ్ఈఓ గొంది వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మ్యాజిక్ డ్రైన్ నిర్మాణాల పై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జూన్: 11వుదయం ప్రతినిధిమ్యాజిక్ డ్రైన్ నిర్మాణాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వి సి హాల్ నందు ఉపాధి హామీ పథకం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేయుత పెన్షన్లలో ఫేస్ అథెంటికేషన్ త్వరగా పూర్తిచేయాలని పెన్షన్లలో అర్హులు, అనర్హుల జాబితా రిజిస్టర్లు తప్పక నిర్వహించాలని, ఎంపీడీవో లాగిన్ లో ఉన్న పెండింగ్ వాటికి అప్రూవల్ ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధించి అన్నింటికి మరుగుదొడ్లు పూర్తి చేయాలని అలాగే కొత్తగా నిర్మించుకున్న ఇండ్లకు కూడా మరుగుదొడ్లు మంజూరు చేయాలని, గ్రామ పంచాయతీల దగ్గర ఉన్న వాటికి సామూహిక మరుగుదొడ్లు పూర్తి చేయాలని రానున్న వర్షాల దృష్ట్యా డ్రైనేజ్, ఇంకుడు గుంతలు పూర్తి చేయాలని రాబోవు వన మహోత్సవం సందర్భంగా చెట్లు నాటడానికి స్థలాలను గుర్తించి గుంతలు తీయించాలని, పండ్ల తోటలు మునగ తోటలు పెంచు లబ్ధిదారులను గుర్తించి వారికి ఉపాధి హామీ కింద లబ్ధి చేకూరేలా చేయాలని ఉపాధి హామీ మెటీరియల్ ప్రభుత్వం నుండి విడుదలైన నిధులను పూర్తి అయిన పనులకు చెల్లింపులు చేసి నిధులు వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పి డి సన్యాసయ్య, జడ్పి సి ఇ ఓ శిరీష, డీపీఓ యాదగిరి, అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హెల్త్ కార్డులను తక్షణమే యాక్టివేట్ చేయాలి

పిఆర్సి ప్రకటించాలి,పెండింగ్ డిఎలు, బిల్లులు విడుదల చేయాలి: టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి.

మధిర, జూన్ 11 వుదయం ప్రతినిధి: మధిర టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన మండల ఆఫీస్ బేరర్స్ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి,ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు లు మాట్లాడుతూ ఉద్యోగుల హెల్త్ కార్డులను తక్షణమే ఆక్టివేట్ చేయాలని,పిఆర్ సి పై ప్రకటన విడుదల చేయాలని,పెండింగ్ డి.ఎ,బిల్లులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి నాగరాజు, ఈ వీరయ్య ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెన్షనరీ బెనిఫిట్స్ ను తక్షణమే చెల్లించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరునెలలకోమారు ప్రకటించాల్సిన (ఇప్పటికే పెండింగ్లో ఉన్న 5 డి ఏ లు)డిఎ లను తక్షణమే ప్రకటించాలని,2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆర్భాటంగా రోజుల వ్యవధిలోనే హెల్త్ కార్డు కై హడావుడి చేసి,అనుమతి లేకుండా ఉద్యోగుల వేతనం కంట్రిబ్యూషన్ పేరుతో చేసిన కోతలు జరిగి పది రోజులైనా హెల్త్ కార్డు ఆక్టివేట్ కాకపోవడం బాధాకరం అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న ఈ నేపథ్యంలో పాఠశాల మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం కోశాధికారి బైర్ల చెన్నయ్య,చేడె రాణి,ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ కన్వీనర్ మల్ల రాజు కార్యదర్శులు లంక నాగేశ్వరరావు,షేక్ లాల్ అహ్మద్,పూట్ల కొండలరావు, బొబ్బిళ్ళపాటి రమేష్ ,నిమ్మగడ్డ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మిర్చి కొనుగోళ్లు ప్రారంభం

మధిర జూన్ 11, వుదయం ప్రతినిధి: మధిర మార్కెట్ యార్డులో గురువారం నాడు మిర్చి కొనుగోళ్ల ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు. ఈ సందర్భంగా బండారు నరసింహారావు మాట్లాడుతూ మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను రెగ్యులర్ మార్కెట్ యాడ్ గా మార్చుటకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారన్నారు. భవిష్యత్తులో ఈ యార్డ్ లో రైతులు పండించిన పంట నిరంతర క్రయవిక్రయాలు జరుగుతాయి. మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను రెగ్యులర్ మార్కెట్ గా అనుమతించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి మధిర నియోజకవర్గ రైతులు పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. మొదటి రోజు కొనుగోళ్ళలో అత్యధికంగాబి,రవి కుమార్ అనే రైతు తేజ రకం మిర్చి 18 బస్తాలు క్రిష్ణా అనే ట్రేడర్ 22.000 లకు దక్కించుకున్నారు. జిల్లాలోని మధిర వ్యవసాయ మార్కెట్ లో అత్యధిక ధర 22.000 రూ లు జెండాపాట పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్,టౌన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,పులిబండ్ల చిట్టి బాబు,కోల్డ్ స్టోరేజ్ యజమానులు మందడపురామకృష్ణ,కళ్యాణపుపుల్లారావు,కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం మరియు ట్రేడర్స్ పాల్గొన్నారు.

ఏఐ నైపుణ్య శిక్షణ సర్టిఫికెట్లు యువతకు అందించిన డిబిసిడిఓ జి జ్యోతి

ఖమ్మం జూన్ 11(వుదయం ప్రతినిధి) ఖమ్మం బీసీ స్టడీ సర్కిల్లో ఏఐ నైపుణ్య శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు డిబిసిడిఓ జి జ్యోతి గురువారం అందించారు. డైరెక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో టీజీబీసీ ఎంప్లాయబిలిటీ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ సెంటర్ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త వారి సహకారంతో యువతకు నాలుగు రోజులపాటు ఏఐ , ఎంప్లాయబిలిటీ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువతకు ఉపాధి నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ ఏఐ పునాదులు ఆధునాతన ఏఐ అంశాలపై శిక్షణ అందించారు. అక్షిత క్లాసులు నిర్వహించారు. డైరెక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఐ బి ఎం సర్టిఫికేషన్ అవకాశాలపై కూడా అవగాహన కల్పించారు.

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన మాటూరు మహాలక్ష్మి.

మధిర, జూన్ 11, వుదయం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో మాటూరు గ్రామానికి చెందిన వేడిశెట్టి మహాలక్ష్మి 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు ఫలితాలు సాధించడం జరిగింది. మాటూరు గ్రామానికి చెందిన వేడిశెట్టి రామకృష్ణ,స్వాతిల కుమార్తె అయిన మేడిశెట్టి మహాలక్ష్మి ప్రాథమిక ఉన్నత విద్యఅంతయు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఖమ్మంలోని శ్రీ చైతన్య కళాశాలలో చదివి 470 మార్కులకు 466 మార్కులు వచ్చినప్పటికీ పట్టుదలతో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి 468 మార్కులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన చిన్నారి మహాలక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇదే స్ఫూర్తితో ఇంటర్ రెండవ సంవత్సరం కూడా మంచి ఫలితాలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి జూన్ 11(వుదయం విలేకరి)జిల్లాలో బల్క్ భూములు, సాదా బైనామా మరియు రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి రెవెన్యూ అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో బల్క్ భూ సమస్యలు, సాదా బైనామా మరియు రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా సర్టిఫికేట్లు జారీ తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బల్క్ భూ సమస్యలు, సాదా బైనామా కేసులు మరియు ప్రజల నుంచి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులపై వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు బుల్క్ భూముల సర్వే జరుగుతున్నదని తెలిపారు. సర్వే లో వేగం పెంచి నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లు త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ సేవా కేంద్రాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లు జాప్యం లేకుండా సత్వరం జారీ చేయాలని ఆదేశించారు. ముక్యంగా విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్నందున ఆలస్యానికి తావు లేకుండా జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనం కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంతకుమారి, భూపాలపల్లి కాటారం డివిజన్ ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ అన్ని మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో చరిత్ర సృష్టించిన నలగొండ ఐకాన్ ఆస్పత్రి 100 బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ

పేదల ప్రాణాలు కాపాడటం మా లక్ష్యం

ప్రొఫెసర్ రాజేష్ డాక్టర్ శశాంక కోడ డాక్టర్ సాయి మౌనికి

నల్గొండ టౌన్ జూన్ 11, వుదయం ప్రతినిధి: నల్గొండ పట్టణ కేంద్రంలో వైద్య రంగంలో మరో చారిత్రాత్మక అడుగు – ఐకాన్ హాస్పిటల్లో 100 మెదడు కణితుల శస్త్రచికిత్సలు విజయవంతంఒకప్పుడు మెదడు కణితి (బ్రెయిన్ ట్యూమర్) అని నిర్ధారణ అయిన వెంటనే నల్గొండ జిల్లా ప్రజలు హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. కుటుంబ సభ్యులను వదిలి, నెలల తరబడి అక్కడ ఉండాల్సి రావడం, లక్షల రూపాయల వైద్య ఖర్చులు భరించడం అనేక కుటుంబాలకు తీవ్రమైన ఆర్థిక మరియు మానసిక భారంగా మారేది. ఆ పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో నల్గొండలోనే అత్యాధునిక న్యూరో సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఐకాన్ హాస్పిటల్ నేడు మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. ఇప్పటివరకు 100 బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి, రోగులందరినీ చికిత్స అనంతరం ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేయడం నల్గొండ వైద్య చరిత్రలో ఒక విశేష మట్టంగా నిలిచింది. ఈ వంద కేసులో సాధారణ శస్త్రచికిత్సలతో పాటు అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మెదడు కణితి కేసులు కూడా ఉన్నాయి. హైదరాబాద్లో ఇలాంటి చికిత్సలకు దాదాపు 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు అయ్యే సందర్భాలు ఉన్నప్పటికీ, ఐకాన్ హాస్పిటల్లో అదే స్థాయి వైద్య సేవలను చాలా తక్కువ ఖర్చుతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. మా లక్ష్యం కేవలం శస్త్రచికిత్సలు చేయడం కాదు – గ్రామీణ మరియు పట్టణ ప్రజల మధ్య ఉన్న వైద్య అసమానతను తగ్గించడం. ప్రపంచ స్థాయి సాంకేతికత, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, అత్యాధునిక పరికరాలు మరియు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ రాజేష్ డాక్టర్ శశాంక కోడ, డాక్టర్ సాయి మౌనికి చెరుకూరి మరియు డాక్టర్ సాయి లావణ్య కడిమి గారి నేతృత్వంలోని న్యూరో సర్జరీ మరియు క్రిటికల్ కేర్ బృందంతో పెద్ద నగరాల్లో లభించే చికిత్సను నల్గొండ ప్రజలకు వారి సొంత జిల్లాలోనే అందించాలనే ప్రయత్నమే ఈ విజయానికి కారణం.
ప్రతి విజయవంతమైన శస్త్రచికిత్స వెనుక ఒక కుటుంబం తిరిగి ఆశను పొందింది. ఒక తల్లి తన పిల్లల వద్దకు చేరుకుంది, ఒక తండ్రి తన బాధ్యతలను తిరిగి స్వీకరించాడు. ఒక యువకుడు తన భవిష్యత్తును మళ్లీ నిర్మించుకునే అవకాశం పొందాడు. ఈ 100 కేసులు కేవలం సంఖ్య కాదు 100 కుటుంబాలకు తిరిగి లభించిన ఆశ మరియు ఆనందానికి ప్రతీక.
ఈ ప్రయాణంలో మాపై నమ్మకం ఉంచిన రోగులు, వారి కుటుంబ సభ్యులు, నల్గొండ ప్రజలు, వైద్యులు మరియు మా మొత్తం సిబ్బందికి ఐకాన్ హాస్పిటల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది
భవిష్యత్తులో కూడా మరింత అధునాతన న్యూరో సర్జరీ సేవలు, అత్యవసర మెదడు మరియు వెన్నుపూస చికిత్సలు, అత్యుత్తమ వైద్య ప్రమాణాలతో నల్గొండ ప్రజలకు అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాము
"పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన అత్యాధునిక వైద్యం ఇప్పుడు నల్గొండ ప్రజలకు వారి ఇంటి వద్దే అందుబాటులో ఉంది ఇదే ఐకాన్ హాస్పిటల్ సంకల్పం అని వారు తెలిపారు

రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన కార్యాచరణ

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

నల్గొండ టౌన్ జూన్ 11(వుదయం ప్రతినిధి) నల్గొండ పట్టణ కేంద్రంలో తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి 12 వందల కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గులేని ప్రభుత్వం ఇదిరైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసే కుట్రఅధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖ పై సీఎం రివ్యూ లేదుమట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారుప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చు వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు ఇవ్వాలి
రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందితెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితనల్గొండ లో ఏర్పాటు చేసిన రైతు సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన కవితవ్యవసాయరంగాన్ని, రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టటంతో పాటు వారి నుంచే తరుగు పేరుతో వెయ్యి కోట్లకు పైగా కప్పం కట్టించుకున్న సిగ్గులేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన మండిపడ్డారు. నల్గొండ లో ఏర్పాటు చేసిన రైతు సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత మాట్లాడారు. ప్రభుత్వానికి ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయ శాఖపై రేవంత్ రెడ్డి కనీసం రివ్యూ చేయలేదని విమర్శించారు. రైతులకు మేలు జరగాలంటే వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇచ్చిన సౌకర్యాలు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. రైతుల నుంచి 12 వందల కోట్ల కప్పంరేవంత్ రెడ్డి సర్కార్ లో రైతులు విలవిలలాడుతున్నారని కవిత అన్నారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా రాక, యూరియ లేక, ధాన్యం కొనుగోళ్ల లేక, సాగు నీళ్ల లేక అవస్థలు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మేలు చేయాల్సి ఉండగా సిగ్గు లేకుండా ఉల్టా వారి నుంచే కప్పం కట్టించుకుంటున్నారని అన్నారు. క్వింటాల్ కు 6 కిలోల తరుగు తీస్తూ, రవాణా ఛార్జీలు రైతులపైనే వేస్తూ దాదాపు 12 వందల కోట్లు రైతుల నుంచి వసూలు చేయటం దారుణమని కవిత అన్నారు. రైతుల కష్టాలను తీర్చాల్సిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు వ్యవసాయ శాఖపై కనీసం ఒక్కసారి కూడా రివ్యూ చేయలేదన్నారు. బకాయి పడిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరంగల్ రిజర్వాయర్లు ఉంటే నల్గొండ లో కాలువలు ఉన్నాయన్నారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్ లో భాగంగా పాలమూరు నీళ్లు వచ్చే అంశమే తప్ప నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు నీళ్లిచ్చే అంశాన్ని ముఖ్యమంత్రి మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు నీళ్లిచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. దిండి ప్రాజెక్ట్ సోర్స్ పాయింట్ ను మార్చి నల్గొండ, పాలమూర మధ్య వివాదం లేకుండా చేయాలన్నారు. అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్...ఇప్పుడు అసైన్డ్ భూములను పరిశ్రమ పేరుతో లాక్కుంటుందని మండిపడ్డారు. జిల్లాకు చెందిన మంత్రి ఒకరు వందల ఎకరాల అసైన్డ్ భూములను కొని పెట్టుకుంటున్నారని...ఎన్నికల చివరి ఏడాది అసైన్డ్ భూములకు ప్రభుత్వం రైట్స్ ఇస్తుందని ఆయన ఇదంతా చేస్తున్నారని చెప్పారు. అసైన్డ్ భూములను కాపాడుకోవాల్సిన అవసరముందని...అందుకు ప్రజలంతా పోరాటానికి సిద్ధం కావాలని కవిత పిలుపునిచ్చారు. ఉచిత విద్యుత్ ఎత్తివేసే కుట్ర రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ ను ఎత్తివేసే కుట్ర చేస్తోందని కవిత అన్నారు. రైతు డిస్కం పేరుతో చేస్తున్న ఈ ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ అడ్డుకోవాల్సిన అవసరముందని చెప్పారు. కొత్త డిస్కం ను ఏర్పాటు చేసి ఇప్పుడు ఉన్న వాటిలో ఒక డిస్కం ను ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతు డిస్కంను ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా ఏర్పాటు చేయాలని ప్రయత్నించటం ద్వారానే అందులో కుట్ర ఉన్న విషయం అర్థమవుతుందన్నారు. ఈఆర్సీ పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేయటం కారణంగా ఆ విషయం బయటకు తెలిసిందని కవిత గుర్తు చేశారు. రైతు డిస్కం ను వ్యతిరేకిస్తూ రైతులంతా ఈఆర్సీకి ఫిర్యాదు చేయాలని కోరారు.
వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి
వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తుండటంపై కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అత్యధిక మంది ఆధారపడుతున్న ఈ రంగంలో సమూల మార్పులు తేవాల్సి ఉందన్నారు. వ్యవసాయం యోగ్యంగా లేకపోవటంతో చాలా మంది రైతులు ఈ రంగాన్ని వీడుతున్నారంటూ వస్తున్న నివేదికలు ఆవేదన కలిగిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని కవిత అన్నారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలన్నీ వ్యవసాయ రంగానికి ఇవ్వాలన్నారు. ఒక పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వాలు ఎన్ని సౌకర్యాలు కల్పిస్తారో వ్యవసాయ రంగానికి కూడా అన్ని సౌకర్యాలు సిద్ధం చేసి ఉంచాలని చెప్పారు. నాలుగు పైసలు బిచ్చం వేసినట్లు చేసి ఏదో దయ చూపుతున్నట్లు చేస్తే మార్పు రాదని అన్నారు. పసిబిడ్డను కాపాడినట్లు వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందుకు కావాల్సిన సమగ్ర కార్యాచరణ తెలంగాణ రక్షణ సేన వద్ద ఉందని కవిత అన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి మార్కెట్ కల్పించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు బ్రాండ్ క్రియేట్ చేయాలని చెప్పారు. ఎంపీగా ఉన్న సమయంలో జగిత్యాల మామిడి పండ్లకు బ్రాండ్ క్రియేట్ చేసి డిమాండ్ పెరిగేలా తాను చేశానని కవిత చెప్పారు. వరి కాకుండా ఇతర పంటలు వేయాలని చెబుతున్న ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేని కారణంగా మళ్లీ భారీ ఎత్తున వరి ధాన్యం పండుతుందని...ఆ ధాన్యాన్ని కొనలేక ప్రభుత్వం మరోసారి చేతులేత్తేసే పరిస్థితి వస్తుందని కవిత చెప్పారు. అందుకు పంటల మార్పిడి విషయంలో ప్రభుత్వం శ్రద్ధతో పనిచేయాలని కోరారు. వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేసే కార్యాచరణ తమ వద్ద ఉందని కవిత అన్నారు. రైతు కాలనీలు, పార్టీలతో సంబంధం లేకుండా రైతు సంఘాలు ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. సమావేశంలో పది తీర్మానాలురౌండ్ టేబుల్ సమావేశంలో పది తీర్మానాలను ఆమోదించినట్లు కవిత చెప్పారు. వాటిని చదివి వినిపించారు. 1. రైతు డిస్కం వద్దు, 2 యూరియ యాప్ తీసేయాలి, 3 బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే ఇవ్వాలి. 4 కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలి. 5 రైతు కూలీలకు రూ. 12 వేలు ఇవ్వాలి. 6. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 7. మూసీ కాలుష్యాన్ని నివారించాలి. 8 నిమ్మ, బత్తాయి రైతులకు అండగా ఉండాలి. 9 పత్తి రైతుల సమస్యలను పట్టించుకోవాలి. 10 రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేయాలి. ఈ పది తీర్మానాలను ఆమోదించామని అన్నారు.

కల్తీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

కల్తికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్.

చెన్నారావుపేట జూన్ 11 (వుదయం న్యూస్ ప్రతినిధి) వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులు పంట సాగు కోసం విత్తనాలు ఎరువులు కొనుగోలు చేస్తున్న తరుణంలో కల్తీ విత్తనాలు నకిలీ ఎరువులు పురుగు మందుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ కోరారు. అతను చెన్నారావుపేట మాట్లాడుతూ నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు, రైతుల జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు నాణ్యతలేని విత్తనాలు వేసి రైతులు పెట్టుబడి పెట్టిన నష్టపోతున్న సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా చోటు చేసుకుంటున్నయని తెలిపారు. వ్యవసాయ అధికారులు ప్రతిరోజు విత్తన ఎరువులు పురుగుమందుల దుకాణాలను ఆకస్మికతనిఖీలు చేసి షాంపూలు సేకరించి ల్యాబ్ కు పంపించాలని సూచించారు అనుమతి లేని కల్తి విత్తనాలు విక్రయించే దుకాణాలపై సిడి ఆక్ట్ ఫర్టిలైజర్ అండ్ కంట్రోల్ అండ్ ఆర్డర్ కింద కేసు నమోదు చేసి లైసెన్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు రైతులు కూడా బిల్లులు తీసుకొని విత్తనాల ప్యాకెట్లపై ప్లాట్ నెంబరు ఉత్పత్తి తేదీ గడువు తేదీ ట్యాగ్ ఉన్నదా లేదని పరిశీలించి కొనుగోలు చేయాలని అతను చూపించారు కల్తీ విత్తనాల పట్ల పంట నష్టం వాటిల్తే రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ అధికారులను వెంటనే ఫిర్యాదు చేయాలని మానవ హక్కుల కమిటీ ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం కల్తికి పాల్పడే వ్యాపారులపై ఉక్కు పాదము మోపాలని ప్రభుత్వాన్ని కోరారు రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

సుబేదారి, జూన్ 11 (వుదయం విలేఖరి): వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ 60వ డివిజన్ పరిధి వడ్డేపల్లి లో గురువారం డివిజన్ ఇంచార్జి పెరుమాండ్ల రామకృష్ణ, మాజీ కార్పొరేటర్ ఏనుకొంటి నాగరాజు, డివిజన్ అధ్యక్షులు ఏనుకొంటి పున్నం చందర్ ల ఆధ్వర్యంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన గన్నోజు నిర్మల ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, దశలవారీగా 5 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో వేయడం వల్ల సొంతింటి కల నెరవేర్చుకోవడానికి ఇదొక మంచి అవకాశం తెలిపారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వంలో దశలవారీగా ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేందర్ రాజు, వార్డ్ ఆఫీసర్ హరినాథ్, బిల్ కలెక్టర్ అజయ్ కుమార్, కాంగ్రెస్ శ్రేణులు జనగాం శ్రీనివాస్, బుస్సా నవీన్ కుమార్, ఎం.డి సాజిత్ మట్టపల్లి కమల్, ఎం.డి అక్మల్, శేఖర్, యుగంధర్, స్వప్న, మీనా తదితరులు పాల్గొన్నారు.

పుట్టకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయడానికి కాంగ్రెస్ సైనికులు సిద్ధంగా ఉన్నారు

మహాదేవపూర్ జూన్ 11(వుదయం ప్రతినిధి) మంథని లో ఉన్న పుట్ట రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయడానికి కాంగ్రెస్ సైనికులు సిద్ధంగా ఉన్నారని మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు అన్నారు గురువారం అయన కాళేశ్వరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వది సంవత్సరలు అధికారం అనుభవించి పది ఇల్లు కట్టడం చేతకాని వ్యక్తి ఈరోజు ఇందిరమ్మ ఇల్లు కడుతుంటే కడుపు మంటతో మచ్చలేని నాయకులైన మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని అన్నారు ఒక సంఘటన లో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటే బాధితులు పుట్ట అనుచరుడి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని అన్నారు యూట్యూబ్ ఛానల్ లో ఇష్టం మచ్చినట్టు వ్యక్తిగత వీడియోలు ప్రసారం చేయడం వాళ్ళ అవమానభారంతో చనిపోతే చనిపోయిన కుటుంబం వక్షాన నిలబడవలసింది పోయి చావుకి కారణమైన వారికీ వత్తాసు పలికి నానా హంగామా చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన పుట్టకు తప్పకుండ ప్రజలు బుద్ధిచెప్తారు అని గత ప్రభుత్వ పాలనలో మంథని లో అడ్వాకేట్ హత్యలు దళితులైన మాదిగ, మాల, నేతకానీ బిడ్డల చావులతో రాజ్యాంగం రాసింది నీ ప్రభుత్వ పాలనలో కాదా మర్చిపోయావా అన్నారు కాళేశ్వరంలో హరిత హోటల్ కోసం, పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం దళితుల భూములు బలవంతంగా పోలీస్ వాళ్ళని ఉషిగోల్పి,ఆనాటి పోలీస్ మీ కులానికి సంబదించిన సబ్ డివిజన్ ఆఫీసర్ తో నాపై కేసు పెట్టించి, రెండు రోజులు పోలీస్ స్టేషన్ లో నిర్భందించింది వాస్తవం కాదా పుట్ట జవాబు చెప్పాలని అన్నారు పోలీస్ లను పుట్ట ఏ విదంగా వాడుకున్నాడో, ఏ విధంగా తప్పుడు పనులకు వినియోగించున్నాడో ప్రజానీకానికి తెలుసు అని తెలిపారు ప్రశాంతంగా ఉన్న మంథని లో అలజడి సృష్టించి రాజకీయ క్రీడా ఆడుకుందామని చూసే నీలాంటి వాళ్ళ ఆటలు సగనివ్వం, తప్పకుండ నీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయడానికి కాంగ్రెస్ సైనికులు సిద్ధంగా ఉన్నారని అన్నారు పుట్ట లాంటి వ్యక్తులు బైట ఉంటే సమాజానికి చాలా ప్రమాదం జరిగే అవకాశం ఉందని అల్లర్లు సృష్టించడానికి ఆస్కారం ఉందని కాబట్టి ఇలాంటి వ్యక్తులపై పోలీస్ లు కఠినం గా వ్యవహరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిట్టూరి నాగేష్, మైనారిటీ మండల నాయకులు ఫారిది, ఇందిరమ్మ కమిటీ నంబర్ పానం శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొండ్రా రాజబాబు గౌడ్ ఉన్నారు.

శ్రమశక్తి అవార్డుకు నాదెళ్ల బాలకృష్ణ ఎంపిక గర్వకారణం

కోదాడ జూన్ 11 (వుదయం)
ప్రజాసేవను ధ్యేయంగా చేసుకుని విధులు నిర్వహించే ఉద్యోగులకు గుర్తింపు తప్పక లభిస్తుందని, శ్రమశక్తి అవార్డు గ్రహీత నాదెళ్ల బాలకృష్ణ అందుకు నిదర్శనమని సూర్యాపేట జిల్లా ఎస్ఈ ఏ.శ్రీనివాసులు, హుజూర్‌నగర్ డివిజన్ డీఈఈఎన్ వెంకటకృష్ణయ్య అన్నారు. కోదాడలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో 1104 యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో వారు మాట్లాడారు. విద్యుత్ శాఖలో రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారానికి బాలకృష్ణ అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. సత్యమేవ జయతే సేవా సమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు.
మేడే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రదానం చేసిన శ్రమశక్తి అవార్డు బాలకృష్ణకు రావడం హుజూర్‌నగర్ డివిజన్‌కే గర్వకారణమన్నారు. విద్యుత్ కార్మికులంతా ప్రజలకు మెరుగైన సేవలు అందించి శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, విద్యుత్ ఉద్యోగులు, వైద్యులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సాగునీటి ప్రాజెక్టులపై తుమ్మల ప్రత్యేక దృష్టి

మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష..

ప్రాజెక్టు పనుల వేగవంతానికి ఆదేశాలు

రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని స్పష్టీకరణ

74 ఎకరాల భూమి సేకరిస్తే లక్ష ఎకరాలకు సాగునీరు

ఖమ్మంవుదయంబ్యూరో జూన్ 12
ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీటి అవనరాలను తీర్చి, వ్యవసాయ అభివృద్ధికి బాటలు వేసే కీలక ప్రాజెక్టుల పూర్తికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల సమస్యలను ఇప్పటికే లేఖ ద్వారా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. తాజాగా గురువారం హైదరాబాద్ జలసౌధలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నీటి పారుదల అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం ఇంచార్జీ మంత్రి వాకటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో సాగునీటి విస్తరణ, వ్యవసాయాభివృద్ధి, నీటి భద్రతకు కీలకమైన సీతమ్మసాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు, సీతారామ ఎత్తిపోతల పథకంలోని జూలూరుపాడు టన్నెల్, వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ, పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ, ఎస్ఆర్ఎల్‌పీ ప్యాకేజీ--10 భూసేకరణ అంశాలపై విస్తృతంగా చర్చించారు.సీతమ్మసాగర్‌కు అనుమతుకు అడ్డంకులు...36.57 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మితమవుతున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు సుమారు 60 శాతం పూర్తయ్యాయని, అయితే ఎన్‌జీటీ వ్యవహారం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో పనులు నిలిచిపోయాయని మంత్రి ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు 282 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్‌జీటీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
జూలూరుపాడు టన్నెల్‌కు ప్రాధాన్యం...సీతారామ ఎత్తిపోతల పథకంలో కీలక భాగమైన జూలూరుపాడు టన్నెల్ పనులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ పనులు పూర్తయితే ఇల్లందు, ఖమ్మం, పాలేరు ప్రాంతాలకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని మంత్రి వివరించారు. భూసేకరణ, అటవీ శాఖ అనుమతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.వెంకమ్మ చెరువు కాలువకు రూ.8 కోట్లు...2008లో ప్రారంభమైన వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ ఇంకా పూర్తికాకపోవడంతో గిరిజన రైతులు, ఆయకట్టు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 72 ఎకరాల భూమిని రైతులు ఇచ్చేందుకు అంగీకరించిన నేపథ్యంలో భూసేకరణ కోసం రూ.8 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాలువ పూర్తయితే ఐదు మైనర్ ఇరిగేషన్ చెరువులు నిండి పరిసర గ్రామాలకు ప్రయోజనం చేకూరనుంది.
పెద్దవాగు పునరుద్ధరణకు నిధులు...
గత ఏడాది జూలైలో దెబ్బతిన్న పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు ఇంకా పూర్తి కాలేదని, ఇందుకు అవసరమైన రూ.3.20 కోట్ల ఆర్థిక అనుమతి ఫైనాన్స్ శాఖ వద్ద పెండింగ్‌లో ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేయాల్సిన రూ.16 కోట్ల వాటాను త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్షలోనూ ఈ అంశంపై అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు.సత్తుపల్లి ట్రంక్ కాలువకు 74 ఎకరాలే అడ్డంకి...
యాటలకుంట టన్నెల్--సత్తుపల్లి ట్రంక్ కాలువ పనుల్లో భాగంగా నాగుపల్లి గ్రామ పరిధిలో 74 ఎకరాల భూసేకరణ కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల, న్యాయపరమైన సమస్యలను త్వరగా పరిష్కరించి భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. కేవలం ఈ 74 ఎకరాల భూమి సేకరణ పూర్తయితే ఈ సాగు సీజన్‌లోనే లక్ష ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలి...జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను రెండు నెలల్లో పూర్తి చేసి సంబంధిత శాఖలకు భూములను అప్పగించాలని మంత్రి తుమ్మల స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణ పనుల్లో జాప్యానికి తావులేకుండా అధికారులు, కాంట్రాక్టు సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఖమ్మం జిల్లాలో సాగునీటి రంగానికి వ్యూహాత్మక ప్రాధాన్యం ఉన్న ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు నీరందడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకత పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెంట్రల్ అసోసియేషన్

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొల్లు బాలకృష్ణ

నల్గొండ టౌన్ వుదయం వార్త ప్రతినిధి జూన్ 11 నల్గొండ పట్టణ కేంద్రంలో టీఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ అసోసియేషన్ భవనం నాంపల్లి లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వసతి గృహ సంక్షేమ అధికారుల సర్వసభ్య సమావేశంలో ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ వారి కార్యదర్శి ముజీబ్ సమక్షంలోనల్గొండ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పెద్దవూర గిరిజన ప్రభుత్వ సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా విధులు నిర్వర్తిస్తున్న కొల్లు బాలకృష్ణ నుతెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెంట్రల్ అసోసియేషన్, వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ , కోశాధికారి బి లక్ష్మణ్ ఎన్జీవో యూనియన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగిళ్ళ మురళి ,కార్యదర్శి జే. శేఖర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉ నల్గొండ జిల్లా వార్డెన్సుల సంఘం అధ్యక్షుడు భీమ గాని రణధీవే, సెక్రటరీ సత్యనారాయణ అభినందనలు తెలియజేయడం జరిగింది

దళిత క్రైస్తవుల అవగాహన సదస్సును విజయవంతం చేయండి

ఏఐసిఎఫ్ ఉమ్మడి నల్లగొండ కోఆర్డినేటర్ పి. డేవిడ్ రాజ్

నల్గొండ టౌన్ వుదయం వార్త ప్రతినిధి జూన్ 11 హొనల్గొండ పట్టణ కేంద్రంలోఈనెల 13న నిర్వహించే దళిత క్రైస్తవుల అవగాహన సదస్సును విజయవంతం చేయాలని ఏఐసిఎఫ్ ఉమ్మడి నల్లగొండ కోఆర్డినేటర్ పి. డేవిడ్ రాజ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని గడియారం సెంటర్ సమీపంలో గల సెల్ఫ్ బాప్టిస్ట్‌హొ చర్చ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని 1950 ప్రేహొ హొసిడెన్షియల్ ఆర్డర్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూహొ నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్లో నిర్వహించే అవగాహన సదస్సుకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, అదేవిధంగా ఏఐసిఎఫ్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజుహొ తో పాటు క్రైస్తవ నాయకులు, పలువురు వక్తలు హాజరవుతున్నారని తెలిపారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించి వారిపై చూపిస్తున్న వివక్షను వెంటనే తొలగించాలని అందరితోపాటు వారిని కూడా సమానంగా చూడాలని కోరారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించకపోతే దళిత సంఘాల నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేవడతామని హెచ్చరించారు. ఈనెల 13న జరిగే క్రైస్తవ సదస్సుకు జిల్లావ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు అధిక సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సెల్ఫ్ బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ క్రిస్టఫర్, ఆర్సీఎం చర్చి ఫాదర్ జీవన్, బిషప్ సమర్పన్ కుమార్, హెబ్రోన్‌హొ సేవకులు జాకోబుహొ రిటైర్డ్ సూపరింటెండ్ ఇంజనీర్ చిట్యాల పాల్ రాజ్ , హెడ్ మాస్టర్ ప్రభు దాస్, డి. ప్రేమ్ కుమార్, మేడి లక్ష్మయ్య, శౌరయ్య, యాచారం యాకోబ్,హొ చింత సుధాకర్ తదితరులుహొ పాల్గొన్నారు

కల్నల్ సంతోష్ బాబు ఆల్ ఇండియా ఓపెన్ ఫిడె రేటెడ్ ర్యాపిడ్ చెస్ సెలెక్షన్స్--2026 జూన్ 14న సూర్యాపేటలో

సూర్యాపేట జూన్: 11వుదయం ప్రతినిధిసూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్నల్ సంతోష్ బాబు ఆల్ ఇండియా ఓపెన్ ఫిడె రేటెడ్ ర్యాపిడ్ చెస్ సెలెక్షన్స్ -- 2026 ను జూన్ 14వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక టి.టి.డి. కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్. సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సెలెక్షన్స్‌లో ప్రతిభ చూపిన వారిని హైదరాబాద్‌లో జరిగే ఆల్ ఇండియా స్థాయి చెస్ పోటీలకు పంపిస్తామని, విజేతలకు షీల్డ్స్, ప్రశంసా పత్రాలు అందజేస్తామని వారు చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ఇతర జిల్లాల చదరంగం క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

రాజగోపాల్ రెడ్డిపై నోరు పారేసుకుంటే ఊరుకోం: చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే!

చండూరు – మునుగోడు, జూన్ 11 (వుదయం): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై కొంతమంది నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను యువజన కాంగ్రెస్ నాయకుడు, జక్కలవారిగూడెం 5వ వార్డ్ మెంబర్ దానరి గణేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులతో ఎన్నికై నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలు, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లాడడం సరికాదన్నారు. ఎమ్మెల్యే గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న సేవలను ప్రజలు గమనిస్తున్నారని, ఆయనపై చేసే నిరాధార ఆరోపణలను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ ఎమ్మెల్యేకు అండగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ

ఖమ్మం వుదయం బ్యూరో జూన్ 11
ఈనెల 21న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే తెలంగాణ ఉద్యమకారుల నమ్మేళనం కరపత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి,చిన్నారి హాస్పిటల్ అధినేత కే వి కృష్ణారావు తో కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ఆవిష్కరించారు.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల

స్థలం, గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు ,25 వేల పెన్షన్ ,మరియు గౌరవం కోసం జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నక్క మహేష్, చందర్ నాయక్, మీసాల మహేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

యాదాద్రి భువనగిరి జూన్ ,11,(వుదయం ప్రతినిధి) గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత అమలు, ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ పనులు, సెర్ప్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, మొదటి విడత నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఇప్పటి వరకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, అట్టి స్థానంలో ఇళ్లు మంజూరు కాని కొత్త లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలను వెంటనే అందజేయాలని సంబంధిత అధికారులను అధికారులను ఆదేశించారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం పనులను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న మెటీరియల్ కాంపోనెంట్ పనులను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు, పనుల బిల్లుల చెల్లింపులు, భౌతిక పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.గ్రామాలలో పెండింగ్ పనులను త్వరత గతిన పూర్తి చేయాలన్నారు. అలాగే సెర్ప్ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, మహిళా సంఘాల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన, ఆర్థిక సాధికారతకు సంబంధించిన అంశాలపై సమీక్షించి, లక్ష్య సాధనకు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

పుట్టకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయడానికి కాంగ్రెస్ సైనికులు సిద్ధంగా ఉన్నారు

మహాదేవపూర్ జూన్ 11(వుదయం ప్రతినిధి) మంథని లో ఉన్న పుట్ట రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయడానికి కాంగ్రెస్ సైనికులు సిద్ధంగా ఉన్నారని మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు అన్నారు గురువారం అయన కాళేశ్వరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరలు అధికారం అనుభవించి పది ఇల్లు కట్టడం చేతకాని వ్యక్తి ఈరోజు ఇందిరమ్మ ఇల్లు కడుతుంటే కడుపు మంటతో మచ్చలేని నాయకులైన మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని అన్నారు ఒక సంఘటన లో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటే బాధితులు పుట్ట అనుచరుడి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని అన్నారు యూట్యూబ్ ఛానెల్ లో ఇష్టం మచ్చినట్టు వ్యక్తిగత వీడియోలు ప్రసారం చేయడం వాళ్ళ అవమానభారంతో చనిపోతే చనిపోయిన కుటుంబం పక్షాన నిలబడవలసింది పోయి చావుకి కారణమైన వారికీ వత్తాసు పలికి నానా హంగామా చేసి రాజకీయ లబ్ది పొందాలని చూసిన పుట్టకు తప్పకుండ ప్రజలు బుద్ధిచెప్తారు అని గత ప్రభుత్వ పాలనలో మంథని లో అడ్వొకెట్ హత్యలు దళితులైన మాదిగ, మాల, నేతకానీ బిడ్డల చావులతో రాజ్యాంగం రాసింది నీ ప్రభుత్వ పాలనలో కాదా మర్చిపోయావా అన్నారు కాళేశ్వరంలో హరిత హోటల్ కోసం, పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం దళితుల భూములు బలవంతంగా పోలీస్ వాళ్ళని ఉషిగోల్పి,ఆనాటి పోలీస్ మీ కులానికి సంబదించిన సబ్ డివిజన్ ఆఫీసర్ తో నాపై కేసు పెట్టించి, రెండు రోజులు పోలీస్ స్టేషన్ లో నిర్బందిశీచింది వాస్తవం కాదా పుట్ట జవాబు చెప్పాలని అన్నారు పోలీస్ లను పుట్ట ఏ విదంగా వాడుకున్నాడో, ఏ విధంగా తప్పుడు పనులకు వినియోగించున్నాడో ప్రజానీకానికి తెలుసు అని తెలిపారు ప్రశాంతంగా ఉన్న మంథని లో అలజడి సృష్టించి రాజకీయ క్రీడా ఆడుకుందామని చూసే నీలాంటి వాళ్ళ ఆటలు సగనివ్వం, తప్పకుండ నీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయడానికి కాంగ్రెస్ సైనికులు సిద్ధంగా ఉన్నారని అన్నారు పుట్ట లాంటి వ్యక్తులు బైట ఉంటే సమాజానికి చాలా ప్రమాదం జరిగే అవకాశం ఉందని అల్లర్లు సృష్టించడానికి ఆస్కారం ఉందని కాబట్టి ఇలాంటి వ్యక్తులపై పోలీస్ లు కఠినంగా వ్యవహారించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిట్టూరి నాగేష్, మైనారిటీ మండల నాయకులు ఫారిది, ఇందిరమ్మ కమిటీ నంబర్ పానం శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొండ్రా రాజబాబు గౌడ్ ఉన్నారు.

కొద్దిపాటి వర్షానికె గుంతల మయమైన రోడ్డు

మనుబోతులగడ్డ నుండి పాకాలకు వెళ్లే ఆరెల్లి రోడ్డుకు మరమ్మతులు చేయరా.

గ్రామ ప్రజలు ఆయకట్టు రైతుల ఆవేదన.

ఖానాపురం, జూన్ 11 (వుదయం ప్రతినిధి): మండలంలోని మనుబోతులగడ్డ నుండి పాకాలకు వెళ్లే ఆరెల్లి ఆయకట్టు రోడ్డు కొద్దిపాటి వర్షానికి గుంతల మయమై ఆయకట్టు రోడ్డు నుంచి వాహనాలు ప్రజలు నడిచే పరిస్థితి లేదని గ్రామ ప్రజలు ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి మనుబోతులగడ్డ నుండి పాకాలకు వెళ్లే ఆరెల్లి ఆయకట్టు రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజలు రైతులు అధికారులు కోరుతున్నారు.

జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ సీట్లకు డ్రా ద్వారా సెలెక్ట్ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 11, వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో విద్యార్థుల ఎంపిక కోసం డ్రా కార్యక్రమం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించబడింది. జిల్లాలోని 8 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో మొత్తం 122 సీట్లు అందుబాటులో ఉండగా, అందులో 60 నాన్ రెసిడెన్షియల్, 62 రెసిడెన్షియల్ సీట్లు ఉన్నాయి. 1వ తరగతి సీట్లకు 60 సీట్లకు గాను 103 దరఖాస్తులు రావడంతో పారదర్శకంగా డ్రా పద్ధతిలో ఎంపిక చేపట్టగా, 5వ తరగతికి 62 సీట్లకు 44 దరఖాస్తులు మాత్రమే రావడంతో అందరూ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ప్రభుత్వం పేద, అర్హులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావు లేకుండా నిర్వహించామని, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. విద్యార్థులు ఉత్తమంగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆమె ఆకాంక్షించారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా చేశామన్నారు. ఎంపికైన విద్యార్థులకు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యతో పాటు, 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు హాస్టల్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఎంపిక జాబితాలను పాఠశాలల నోటీసు బోర్డులు, జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ప్రదర్శించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా విద్యాధికారి, ఎంఈఓలు, కమిటీ సభ్యులు, ఎస్సీ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతన పరికరాలను ప్రారంభించిన సీపీ గౌష్ఆలం

కరీంనగర్ జూన్ 11(వుదయం ప్రతినిధి): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ గ్యారేజ్ నందు ఈ నూతన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా ఇక్కడ పనిచేసే మెకానిక్‌లకు వాహనాల రిపేర్ పనులు సులభతరం అవుతాయి. ఈ హైడ్రాలిక్ లిఫ్ట్ ద్వారా వాహనాన్ని సులభంగా పైకి లేపి, కింది భాగంలో ఉండే ఎలాంటి మరమ్మత్తులనైనా ఎంతో సురక్షితంగా, వేగంగా చేసుకునే వీలుంటుంది. అలాగే 3 హెచ్.పి కంప్రెషర్ టైర్ చేంజర్ టూల్ ద్వారా వాహనాల టైర్ల మార్పిడి ప్రక్రియ మరింత సులభం కానుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు త్వరితగతిన అందుబాటులో ఉంటాయని సీపీ పేర్కొన్నారు. గ్యారేజ్ నిర్వహణను, వాహనాల భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వు విభాగానికి ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు మేడ కిరణ్ కుమార్, రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన అధికారులు, మెకానిక్‌లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పటిష్ఠ ప్రణాళికతో పరకాల డైరీని విజయవంతం చేయాలి. ఎమ్మెల్యే రేవూరి

వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ల సమక్షంలో సమావేశం.

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 11 పరకాల మహిళా డెయిరీని పటిష్ట ప్రణాళికతో విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పాల ఉత్పత్తి, మార్కెటింగ్ వ్యూహాలు, రైతుల సంక్షేమంపై సమగ్రంగా చర్చించారు. ముందుగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, పరకాల మహిళా డెయిరీని ఒక ఆదర్శ మోడల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. పాల సేకరణ, ఉత్పత్తి, నాణ్యత, మార్కెటింగ్ అనే నాలుగు అంశాలే డెయిరీ విజయానికి కీలకమని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఈ డెయిరీ బలమైన వేదికగా నిలవాలని, గ్రామీణ మహిళలకు స్థిర ఆదాయం కల్పించేలా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరగాలని, వారం లేదా పది రోజుల్లోనే చెల్లింపుల వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. అలాగే రైతులకు బోనస్, గ్రూప్ ఇన్సూరెన్స్, పశు బీమా వంటి సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. మార్కెట్‌లో పోటీని తట్టుకునేలా సమర్థవంతమైన బ్రాండింగ్, ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. రిటైలర్లు, మిల్క్ పార్లర్ల ఎంపికను వేగవంతం చేయాలని, పాల సరఫరా చేసే రైతుల వివరాలను లీటర్ల ఆధారంగా వర్గీకరించి సమగ్ర డేటా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. డెయిరీ కార్యకలాపాల్లో పారదర్శకత, నిబద్ధత తప్పనిసరిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, పరకాల మహిళా డెయిరీని కేవలం ఉత్పత్తి కేంద్రంగా కాకుండా మహిళల సాధికారతకు కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. మార్కెట్‌లో ఉన్న వివిధ పాల బ్రాండ్ల విక్రయాలు, వినియోగదారుల అభిరుచులు, పోటీ పరిస్థితులను అధ్యయనం చేసి వాటికి అనుగుణంగా ఉత్పత్తులను రూపొందించాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి రాజీ లేకుండా వినియోగదారుల విశ్వాసం గెలుచుకోవాలని చెప్పారు. అలాగే డెయిరీ నిర్వహణలో ప్రతి స్థాయిలో డేటా ఆధారిత విధానాన్ని అనుసరించాలని ఆదేశించారు. తదుపరి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, పాల సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రైతుల వర్గీకరణ, పాల సరఫరా పరిమాణం, చెల్లింపుల విధానం వంటి అంశాలను డిజిటల్ పద్ధతిలో నిర్వహించాలని తెలిపారు. డెయిరీకి అవసరమైన మౌలిక వసతులు, మార్కెటింగ్ చానెల్స్‌ను సమన్వయంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. రైతుల విశ్వాసమే డెయిరీకి బలమని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, అదనపు డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు, డీపీఎం సరిత, ఏపీఎం దివాకర్‌రాయ్, జనరల్ మేనేజర్ కృష్ణ, మెప్మా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు ఆయాల నియామకాలకు దరఖాస్తుల స్వీకరణ.

మండల విద్యాశాఖ అధికారి చరణ్ సింగ్.

ఖానాపురం, జూన్ 11 (వుదయం ప్రతినిధి):మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలోని ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ల, ఆయాల నియామకాల కోసం అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారి మాలోత్ చరణ్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని మంగళవారిపేట, మనుబోతులగడ్డ, ఖానాపురం, అశోకనగర్ ప్రాథమిక పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ల, ఆయా పోస్టులకు అర్హులైన స్థానిక అభ్యర్థులు ఈనెల 12 నుంచి 19 వరకు ఎంఆర్సి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు తెలుపుతూ, ఇన్స్ట్రక్టర్ పోస్ట్ కు అర్హత ఇంటర్మీడియట్ తో పాటు డీపీస్ఈ, డిఈఎల్ ఈడి పూర్వ ప్రాథమిక విద్యా శిక్షణ పూర్తి చేసిన వారికి ప్రభుత్వ నియమ నిబంధన మేరకు ప్రాధాన్యత ఇవ్వబడునాని తెలుపుతూ,అభ్యర్థులు దరఖాస్తులతో పాటు అవసరమైన విద్యార్హత, వయస్సు, ఆధార్, కుల ధృవీకరణ పత్రలతోపాటు ఇతర సంబంధిత ధృవపత్రాలను జత చేయాలని దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఎంఈఓ తెలిపారు.

డిసిహెచ్ఎస్ కార్యాలయం, పెద్దపల్లి

పెద్దపల్లి జూన్ 11 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన 27 సంవత్సరాల గర్భిణీ స్త్రీ గత కొంతకాలంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో యాంటినేటల్ చెకప్‌లు (ఖాత్వఖు–ఖశ్రీ జష్టవఎషఎబజాం) చేయించుకుంటున్నారు. సాధారణ అల్ట్రాసౌండ్ స్కాన్ నిర్వహించగా ఆమెకు పూర్తి ప్లాసెంటా ప్రీవియా (జశీఎజాశ్రీవవ ్రాశ్రీఖఎవత్ఖు ్రాతీఖవజఖు) ఉండటంతో పాటు ప్లాసెంటా ఇంటర్నల్ ఓస్‌ను పూర్తిగా కప్పి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అనంతరం ఎంఆర్ఐ (వీ=×) పరీక్ష కూడా చేపించగా అదే నిర్ధారణ అయింది. ఈ పరిస్థితి అత్యంత ప్రమాదకరమైన గర్భధారణ సమస్యగా పరిగణించబడుతుంది. ప్రసవ సమయంలో తీవ్రమైన రక్తస్రావం సంభవించే అవకాశం ఉండటంతో సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారి సూచనల మేరకు వైద్య బృందం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. శస్త్రచికిత్స కోసం నాలుగు యూనిట్ల రక్తాన్ని రిజర్వ్ చేసి, అత్యంత జాగ్రత్తగా సిజేరియన్ శస్త్రచికిత్సను నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావాన్ని సమర్థవంతంగా నియంత్రించి, తల్లి మరియు శిశువును క్షేమంగా ఉంచడంలో వైద్య బృందం విజయవంతమైంది. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో వారి కుటుంబ సభ్యులు మరియు బంధువులు ఆనందం వ్యక్తం చేస్తూ సూపరింటెండెంట్ గారికి మరియు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి సర్జరీలో గైనకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ మంజుల మరియు డాక్టర్ శ్రీదేవి అనేస్తేషియా వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ మరియు డాక్టర్ కృష్ణవేణి గారు పాల్గొన్నారు. ఈ సర్జరీ చేసిన వైద్య బృందశీను, ు సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

పుట్ట మధు పై అర్ద రహిత విమర్శలు చేస్తే సహించేది లేదు

పూదరి సత్యనారాయణ పై కేసు కుట్ర పూరితమే..!

మంథని మధు మృతి హత్యన ఆత్మహత్యనా?

- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారు-

బిఆర్ఎస్ నాయకులు

మంథని, జూన్ 11వుదయం ప్రతినిధి మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధు పై అర్ద రహిత విమర్శలు చేస్తే సహించేది లేదని. బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఏగోళం శంకర్ గౌడ్.రచ్చపల్లి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్. జంజర్ల శేఖర్. మాజీ ఎంపీటీసీ. పెగడ శ్రీనివాస్. మంథని లక్ష్మిణ్ హెచ్చరించారు. మంథని రాజా గృహా వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముత్తారం మండలంలో ఓ వ్యక్తి ఆత్మహత్య కేసులో ఎలాంటి ప్రమేయం లేని బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్ పై కేసు అక్రమైనదాని ఇందులో నూటికి నూరు పాళ్ళు రాజకీయ కుట్ర దాగివుందని ఆరోపించారు. ఏది వాస్తవమో... ఏది అవాస్తవమో.. కండ్లున్న చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ నాయకులు వ్యవహారిస్తున్నారని ఏద్దేవా చేశారు. గతంలో మంథని మధు మృతి హత్యన ఆత్మహత్యనా అనే అంశంపై గల్లి నుండి ఢిల్లీ రాక అనేక రకాలుగా నాన్న హంగామా చేసిన దళిత కుటుంబానికిసరైన న్యాయం చేస్తానన్న ప్రస్తుత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని మధు కుటుంబానిక కుటుంబానికి 50 లక్షల సహాయంతో పాటు గవర్నమెంట్ ఉద్యోగం ఇప్పించాలని టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మంథని లక్ష్మణ్ డిమాండ్ చేశారుమంథని నియోజకవర్గంలో అధికార పార్టీని ప్రశ్నిస్తే చాలు ఆ ప్రశ్నించే గొంతుకులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నేతల మెప్పు కోసం పోలీసులు అత్యుత్సాహం చూపిస్తుండడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో మాయ మాటలతో గారడీ గ్యారెంటీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అటకెక్కించినట్లే మంథని సెగ్మెంట్ లో కూడా మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్ళదీస్తుందన్నారు. దాదాపు 40 ఏళ్ల పాటు మంథనిలో అధికారంలో ఉన్న తండ్రి కొడుకుల కాలంలో చేయలేనటువంటి రింగు రోడ్డును పుట్ట మధు హయాంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. తాము చేయలేని రింగు రోడ్డును కూడా తామే చేసినట్లు ప్రగల్బాలు పలకడం చూసి జనాలు విస్తూపోతున్నారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గం నుండి గెలుపొంది నలుగున్నారేండ్ల కాలంలోనే ఎంతో అభివృద్ధి చేసినారని తాము చేసిన అభివృద్ధి పై బహిరంగ చర్చకుయైన సంసిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. మంథని మట్టి బిడ్డ పుట్ట మధు అధికారంలో ఉన్న ప్రతి పక్షంలో ఉన్నా ఎప్పుడు ఈ ప్రాంత ప్రజల కష్ట సుఖాల్లో తోడుండే నాయకుడని అలాంటి నాయకుడిని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాల ప్రజల పెన్నిధి పుట్ట మధును గెలిపించుకోవాలనే సంకల్పంతో ప్రజలు ఉన్నారన్నారు. ఏది ఏమైనా పుట్ట మధు విజయాన్ని ఎవ్వరు అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య పుప్పాల తిరుపతి లోడారి రామన్న జంజర్ల శేఖర్ జావీద్ ఇర్ఫాన్ ఆరేపల్లి కుమార్ వేముల లచ్చన్న దేవల్లవిజయ్ కుమార్ సాగర్ రోడ్ల శ్రీనివాస్ బడికల శ్రీనివాస్ పోలు కనకరాజు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ పెద్దపల్లి గారి ఆధ్వర్యంలో నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారుతో సమీక్ష సమావేశం నిర్వహించి ఈ విధముగా మాట్లాడినారు

పెద్దపల్లి జూన్ 11 (వుదయం ప్రతినిధి) జాతీ ఆరోగ్య కార్యక్రమాపై ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేయాలని కోరినారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు సమన్వయంతో పనిచేయాలని సమయపాలన పాటించాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపినారు. డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ జిల్లాలో అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుమతితో ఉన్న సిబ్బందిలోని డాక్టర్ లక్ష్మి భవాని నీ ఇంచార్జ్ మాత శిశు సంరక్షణ ప్రోగ్రామ్ అధికారిగా నియమించడం జరిగినది. త్వరలో ప్రారంభమయే స్టాప్ డయేరియా ప్రోగ్రాం కొరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ కార్నర్ డిపోలను ఏర్పాటు చేయాలని కోరినారు .

డయేరియా వ్యాధిపై ప్రజలలో అవగాహన కలిగించి తగు జాగ్రత్తలు తీసుకునేటట్లు చేయాలని వ్యాధికి గురైన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో తగు చికిత్సలు తీసుకొని డయేరియా వ్యాధికి గురికాకుండా ఉండాలని ప్రజలను కోరినారూ. జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ టార్గెట్ కలిగిన ప్రతి వ్యక్తిని క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని తెలిపినారు. ప్రజలలో క్షయ వ్యాధి పైన అవగాహన కల్పించాలని కోరినారు. ఇంచార్జ్మాతా శిశు సంరక్షణ అధికారికి డాక్టర్ లక్ష్మీ భవాని మాట్లాడుతూ

ప్రతి గర్భిణీ స్త్రీ నమోదు చేసిన వెంటనే వారికి అందించవలసిన సేవలపై నిర్లక్ష్యం వహించరాదని వ్యాధి నిరోధక టీకాలను మాతా శిశువుకు ఇవ్వడంలో సమయపాలన పాటించాలని తెలిపినారు. 14 సంవత్సరాలు నుండి 15 సంవత్సరాల లోపు ప్రతి ఆడపిల్లలకు హెచ్పి వ్యాక్సిన్ అందేటట్లు చూడాలని కోరినారు ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వలన గర్భముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ఉంటాదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత

మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్

శివరాం మొసళ్ల అభయారణ్యాన్ని సందర్శించిన మంథని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థినులు

పెద్దపల్లి (మంథని)జూన్ 11(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే క్రమంలో భాగంగా, 'ఎన్విరాన్‌మెంట్ థీమ్ ప్రోగ్రామ్స్'లో భాగంగా గురువారం శివరాం మొసళ్ల అభయారణ్యం వేదికగా 'వనదర్శిని' కార్యక్రమాన్ని నిర్వహించామని మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ తెలిపారు.

?ఈ కార్యక్రమంలో భాగంగా మంథని జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 42 విద్యార్థినులకు, పి.ఇ.టి శ్రీనివాస్, ఇద్దరు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఖానాపూర్ బ్లాక్ 268 శివరాం మొసళ్ల అభయారణ్యాన్ని విద్యార్థులకు సందర్శింపజేశారు. విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణ,పర్యావరణ సమతుల్యతలో అడవులు పోషిస్తున్న కీలక పాత్రపై అటవీ శాఖ సిబ్బంది వివరించారు. ప్రకృతిని చిన్నతనం నుంచే ప్రేమించాలని, అడవులను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్ కుమార్, ఖానాపూర్ సర్పంచ్ ఎస్. అరుణ, వార్డు సభ్యులు, జె. తిరుపతి, జి. కొమురయ్య, పి. దేవదాస్, ఎఫ్ఎస్ఓలు ఎం. నర్సయ్య, హెచ్. మంగిలాల్, రహమతుల్లా, ఎండీ. అమీరుద్దీన్, ఎస్.కె. నహీదా పర్వీన్, ఎం. శ్రీకాంత్, ఏ. మాధురి, పి. రజిత, మేహరాజ్, ఎస్. ప్రదీప్, అక్తర్ పాషా, టి. రామ్ సింగ్ అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ముచ్చోనిపల్లిని ముంచేస్తున్న 'మట్టి' మాఫియా!

*** రిజర్వాయర్ వద్ద యథేచ్ఛగా భూగర్భ దోపిడీ.. రాత్రింబవళ్లు అక్రమ తవ్వకాలు**
*** కలెక్టర్, ఎస్పీ ఆదేశాలు 'గాలికి'.. స్థానిక అధికారుల 'మామూలు' నిర్లక్ష్యం?**
*** క్షేత్రస్థాయి ఆధారాలిచ్చినా కదలని యంత్రాంగం.. అక్రమార్కులకు అండ ఎవరిది?**

గద్వాల జూన్ 11 (వుదయం బ్యూరో)

అధికారిక ఆదేశాలు బేఖాతర్.. నిబంధనలు నవ్వులపాలు.. వెరసి గట్టు మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. "పర్మిషన్ లేదు.. బండి పేపర్లు లేవు.. పట్టుకుంటే మహా అయితే జరిమానా కడతాం.. మళ్లీ దందా మొదలుపెడతాం" అంటూ కొందరు అక్రమార్కులు ప్రభుత్వ సంపదను నిలువునా కొల్లగొడుతున్నారు. గట్టు మండల పరిధిలోని ముచ్చోనిపల్లి రిజర్వాయర్, 109 ప్యాకేజీ అలుగు వద్ద సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా ఇందుకు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. రక్షణగా నిలవాల్సిన స్థానిక యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వ సొమ్ము గుండెల మీద గునపాలు దింపుతున్న చందంగా మారింది.కంటిముందే 'మట్టి' స్కామ్.. నిద్రపోతున్న నిఘా!ముచ్చోనిపల్లి జలాశయ పరివాహక ప్రాంతం ఇప్పుడు మట్టి దోపిడీదారులకు కామధేనువుగా మారింది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా యంత్రాల సాయంతో భూగర్భాన్ని తవ్వేస్తూ, ప్రకృతి సమతుల్యతను దెబ్బతీస్తున్నారు. నిబంధనల ప్రకారం జలాశయాల పరిసరాల్లో ఇలాంటి భారీ తవ్వకాలు పూర్తిగా నిషిద్ధం. కానీ, కొందరు ప్రభావశీల వ్యక్తులు వెనకుండి నడిపిస్తున్న ఈ దందాకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు వందల సంఖ్యలో ప్రతిరోజూ మట్టిని తరలిస్తున్నా కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.ఆధారాలు 'వాట్సాప్' చేసినా.. అటువైపే చూడని అధికారులు!స్థానిక ప్రజలు ఈ అక్రమ వ్యవహారంపై తిరుగులేని ఆధారాలు సేకరించారు. అక్రమ తవ్వకాలు జరుగుతున్న దృశ్యాలు, వాహనాల వివరాలతో కూడిన ఫోటోలు, వీడియోలను గద్వాల ఆర్డీఓ, గట్టు తహసీల్దార్, మరియు స్థానిక ఎస్ఐల వాట్సాప్ నంబర్లకు పంపించారు. అయితే, స్పష్టమైన ఆధారాలు కళ్లముందున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న 'అంతర్యం' ఏమిటనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. 'ఫిర్యాదులు అందినా క్షేత్రస్థాయిలో కదలిక లేదంటే.. ఈ దందా వెనుక ఏ స్థాయి హస్తం ఉంది?' అని స్థానికులు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు.ప్రజా డిమాండ్లు.. తక్షణ చర్యలు అవసరం! తక్షణమే బ్రేక్ వేయాలి: ముచ్చోనిపల్లి రిజర్వాయర్ పరిసరాల్లో సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను యుద్ధప్రాతిపదికన నిలిపివేయాలి.వాహనాల సీజ్: పత్రాలు లేకుండా, నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న ట్రిప్పర్లు, పొక్లెయిన్లను వెంటనే సీజ్ చేయాలి. కఠిన చర్యలు: ప్రభుత్వ సంపదను దోచుకుంటున్న సూత్రధారులపై మరియు వారికి పరోక్షంగా సహకరిస్తున్న క్షేత్రస్థాయి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. కలెక్టర్ గారే కనువిప్పు కలిగించాలి..!జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఇచ్చే ఉన్నత స్థాయి ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు కావడం లేదనేది మిస్టరీగా మారింది. స్థానిక యంత్రాంగం పూర్తిగా చేతులెత్తేసిన తరుణంలో, ఇకనైనా జిల్లా కలెక్టర్ గారు నేరుగా స్పందించి, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలతో దాడులు నిర్వహించాలని ముచ్చోనిపల్లి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రభుత్వ సంపదతో పాటు రిజర్వాయర్ ఉనికి కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమాలు

సంగారెడ్డి, జూన్ 11:వుదయం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) సంగారెడ్డి ప్రాంతీయ కార్యాలయం, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహకారంతో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాల వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, పర్యావరణ పరిరక్షణ అవసరం, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాల వినియోగం వంటి అంశాలపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించారు. సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా అపిటోరియా ఫార్మా లిమిటెడ్, హానర్ ల్యాబ్స్ లిమిటెడ్, కోవలెంట్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు సంయుక్తంగా గుండ్లమాచునూర్ గ్రామంలో ప్లాస్టిక్ రహిత పర్యావరణం కోసం అవగాహన ర్యాలీ నిర్వహించాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు పిలుపునిచ్చాయి.అలాగే వివిధ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమాలు చేపట్టారు. ఐలా, పాశమైలారం ఆధ్వర్యంలో ఇస్నాపూర్ చెరువు వద్ద, ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ రుద్రారం చెరువు వద్ద ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాయి. గుండ్లమాచునూర్ గ్రామంలో కూడా ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ చేపట్టి, వ్యర్థాల వేరు చేయడం, సరైన నిర్వహణ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పరిశ్రమల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి ప్రజా ప్రదేశాలను శుభ్రపరిచారు. పర్యావరణ పరిరక్షణలో పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమాలు తెలియజేశాయి.

ఈ సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల పర్యావరణహిత ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్‌ను ఏర్పాటు చేశారు. వస్త్ర సంచులు, స్టీల్ పాత్రలు, గాజు సీసాలు, జీవావక్షేయ ఉత్పత్తులు తదితర వస్తువులను ప్రదర్శించారు.అవగాహన కార్యక్రమంలో భాగంగా తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, సిబ్బందికి వస్త్ర సంచులు పంపిణీ చేయగా, అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో కూడా వస్త్ర సంచులు అందజేసి ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు, ప్రజల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, స్థిరమైన పర్యావరణహిత జీవన విధానాలను అవలంబించాలనే అవగాహన మరింత పెంపొందింది.

పత్తి రైతులు జాగ్రత్త

*** నకిలీ విత్తనాలతో మోసపోకండి**
*** గతంలో యాలాలలో భారీగా పట్టుబడిన నకిలి పత్తి విత్తనాలు**

యాలాల జూన్ 11 (వుదయం ప్రతినిధి):-

మృగశిర కార్తి కోసం ఎదురుచూస్తున్న రైతులు కార్తి రానే వచ్చింది. వర్షాం ముఖం చాటు వేయడంతో పంటలు నాటడం ఆలస్యమైంది. ఇప్పటివరకు రైతులు పంట పొలాలను చదును చేసుకొని పంటలు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఎండాకాలంలో పొలాలు దున్ని రెడీగా చేసుకున్నారు. పత్తి రైతులు ఎప్పుడు వర్షాలు వస్తాయో పత్తి నాటు వేసుకుందామని అనుకుంటున్నారు. ఇప్పటికి రైతులు వివిధ ప్రాంతాల నుండి పత్తి విత్తనాలను కొనుగోలు చేసి నిల్వ ఉంచుకున్నారు. వర్షాలు రాకపోవడంతో పత్తి విత్తనాలు వేయడానికి కొంచెం ఆలస్యం జరుగుతుంది. గత సంవత్సరం ఈ కార్తిలో వర్షాలు కురవడంతో ఇప్పటికే రైతులు విత్తనాలు వేసుకున్నారు. ఈసారి వర్షాలు ఆలస్యం కావడంతో పత్తి విత్తనాలు నాటేందుకు రైతులు వెనుక ముందర ఉన్నారు. మరికొందరు రైతులు ఇప్పటికే దుక్కులు దున్ని రెడీగా ఉంచిన పొలాల్లో పత్తి విత్తనాలు నాటు వేస్తున్నారు. వర్షాల కోసం ఎదురుచూస్తూ ఉట్టి భూమిలో విత్తనాలు నాటుకుంటున్నారు. గతంలో కొందరు వ్యాపారస్తులు రైతులను మోసం చేసేందుకు నకిలీ పత్తి విత్తనాలను విక్రయించారు. నకిలీ విత్తనాలు నాటిన రైతులు పంట నష్టపోయారు. గడ్డి మందు విత్తనాల పేరుతో కిలో చొప్పున పత్తి విత్తనాలు విక్రయిస్తున్నారు. యాలాల మండలంలో నకిలీ విత్తనాలు సరఫరా చేయడంలో కొందరు వ్యాపారస్తులు చురుకుగా ఉంటారు. నకిలీ విత్తనాలు సరఫరా చేసిన కొందరు కేడిగాలను పోలీసులు పట్టుకొని నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న ఓ వ్యాపారిపై కేసు నమోదు చేశారు. దీంతో పెద్ద మొత్తం పట్టుబడిన పత్తి విత్తనాల విషయం రాష్ట్రవ్యాప్తంగా తెలిసిందే. కొందరు రైతులు వివిధ ప్రాంతాలైన మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, పెబ్బేరు ప్రాంతాల నుండి విత్తనాలను కొనుగోలు చేసుకున్నారు. ఆ ప్రాంతంలో పత్తి విత్తనాలు ధర తక్కువగా ఉండడంతో రైతులు ఎక్కువ మొత్తంలో ఆ ప్రాంతం నుండి కొనుగోలు చేసుకుని నాటుకుంటున్నారు. తాండూర్ వికారాబాద్ ప్రాంతంలో దుకాణదారులు అదే పత్తి విత్తనాలు ఎక్కువ ధరలకు విక్రయించడంతో రైతులు వారిపై పత్తి విత్తనాలు కొనడానికి మక్కువ చూపడం లేదు. అదేవిధంగా వికారాబాద్ జిల్లాలో పత్తి విత్తనాలు కొనుగోలు చేస్తే నకిలీ విత్తనాలు ఉంటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కావున ఇప్పటికే రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసుకుని పంటలు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలపై దృష్టి సాధించడం లేదని విమర్శలు ఉన్నాయి ఇప్పటికైనా స్పందించి నకిలీ విత్తనాలు అరికట్టడంలో వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని పలు రైతులు కోరుతున్నారు. *తనిఖీలు చేపట్టాం :ఏవో శ్వేత నకిలీ పత్తి విత్తనాలపై తనిఖీలు చేపట్టామని యాలాల మండల ఏవో శ్వేత తెలిపారు. ఇప్పటికి రెండుసార్లు తనిఖీలు నిర్వహించమని వివరించారు. వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ సమన్వయంతో మరోసారి తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలపై రైతులకు అనుమానం వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

యుద్ధప్రాతిపదికన ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పూర్తి చేయాలి

- ఐఏఎస్ కమిషనర్ శివకుమార్ నాయుడు

నారాయణపేట జూన్11 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లాకు సంబంధించిన వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం పెండింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐ.ఏ.ఎస్. పునరావాసం ,భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు, ఐ.ఏ.ఎస్. అధ్యక్షతన భూసేకరణ, ఇరిగేషన్, సర్వే,భూ రికార్డుల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు.సమావేశంలో భీమా ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను తక్షణమే పూర్తి చేసి, సంబంధిత భూములను ఇరిగేషన్ శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.భీమా కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణకు అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని సంబంధిత చీఫ్ ఇంజనీర్‌కు కమిషనర్ సూచించారు. భూసేకరణ ప్రక్రియలో నిధుల కొరత కారణంగా ఎటువంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ఇరిగేషన్ శాఖ పరిధిలో ఇంకా ఏవైనా పెండింగ్ రిక్విజిషన్లు ఉన్నట్లయితే వాటిని వెంటనే భూసేకరణ అధికారులకు అందజేసి తదుపరి చర్యలు చేపట్టేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.జూరాల ప్రాజెక్టు పరిధిలోని అనుగొండ, అంకెన్‌పల్లి, దాదన్‌పల్లి పునరావాస కేంద్రాలకు సంబంధించిన భూసేకరణ , అభివృద్ధి పనుల పురోగతిని కూడా సమీక్షించారు. పునరావాస కేంద్రాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ కె. శివకుమార్ నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో అమలవుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల ప్రాజెక్టులుగా గుర్తించిందన్నారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందువల్ల పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, డ్రైనేజీ తదితర అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి, నిర్వాసిత కుటుంబాలకు మెరుగైన జీవన వాతావరణం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ సి . హెచ్.ప్రియాంక, ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, భీమా,కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్, భీమా ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీధర్, కోయిల్‌సాగర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రతాప్ సింగ్, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) ఎల్. రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, సహాయ సంచాలకులు (సర్వే ,భూ రికార్డులు)తో పాటు ఇరిగేషన్, భూసేకరణ, సర్వే శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూన్ 11 (వుదయం కరస్పాండెంట్)

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దినోత్సవంకు సంబంధించిన గోడపత్రికలను సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. యాక్సెస్ టు జస్టిస్ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు చిన్నమ్మ థామస్, డిసిపిఓ నరసింహ, కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎడ్విన్ థామస్, శ్రీలక్ష్మి, సోషల్ మొబిలైజర్స్ ధనలక్ష్మి, విజ్జులత, మద్దిలేటి పాల్గొన్నారు.

వేస్ట్ మేనేజ్మెంట్ కట్టుదిట్టంగా అమలు

- మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలి::
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, జూన్ 11:--వు దయం

జిల్లా ప్రతి నిధి.జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026ను సమర్థవంతంగా అమలు చేసి పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈవో, డివిజనల్ పంచాయతీ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక, డీఆర్‌డీఓ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఉత్పత్తి అయ్యే తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల రవాణా, ప్రాసెసింగ్ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, చెత్తను కాల్చివేయడం వంటి చర్యలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.భారీ స్థాయిలో వ్యర్థాలు ఉత్పత్తి చేసే అపార్ట్మెంట్లు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాళ్లను బల్క్ వేస్ట్ జనరేటర్లుగా గుర్తించి, వారు నిబంధనలకు అనుగుణంగా వ్యర్థాల నిర్వహణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ట్టంగా పర్యవేక్షించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లపై చెత్త లేకుండా పరిశుభ్రతను కాపాడేందుకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో డంపింగ్ యార్డులు, వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ, మౌలిక వసతుల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా ఆయా మున్సిపాలిటీలలో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఆస్తి పన్ను వసూళ్లు, గత సంవత్సరం వసూళ్ల వివరాలపై మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లాను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026ను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ కోరారు.

అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం పర్యావరణ పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన బట్ట సంచులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ పాండు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, డీఆర్‌డీఓ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

న్యూ జిల్లా కోర్టు సముదాయం నిర్మాణానికి మద్దతు

- జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన సీనియర్ న్యాయవాదులు

గద్వాల జూన్ 11 (వుదయం బ్యూరో)

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను పలువురు సీనియర్ న్యాయవాదులు, సామాజిక ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రతిపాదిత నూతన జిల్లా కోర్టు సముదాయం నిర్మాణంపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన స్థలంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన కోర్టు సముదాయం నిర్మాణం జిల్లాకు అవసరమని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా వారు కలెక్టర్ కు సమర్పించిన వినతిపత్రంలో పలు ముఖ్య అంశాలను ప్రస్తావించారు. జిల్లా కోర్టు సముదాయం నిర్మాణానికి ప్రతిపాదిత స్థలం పూర్తిగా ప్రభుత్వ భూమి కావడం వల్ల భూసేకరణ సమస్యలు ఉండవని పేర్కొన్నారు. భవిష్యత్‌లో కోర్టుల విస్తరణ, న్యాయవాదుల ఛాంబర్లు, పార్కింగ్, లిటిగెంట్ సౌకర్యాలు, ఇతర అనుబంధ కార్యాలయాల ఏర్పాటుకు తగినంత స్థలం అందుబాటు లో ఉందని తెలిపారు. గద్వాల-ఎర్రవల్లి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయి ప్రభుత్వ సంస్థలను కూడా భవిష్యత్ అభివృద్ధి దృష్టితో ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయడం అవసరమని అభిప్రాయపడ్డారు. నూతన కోర్టు సముదాయం నిర్మాణం ద్వారా న్యాయవాదులు, కక్షిదారులు, ప్రభుత్వ శాఖలు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ అభివృద్ధి అంటే కేవలం నేటి అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, రాబోయే తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాలను సృష్టించడం కూడా. జిల్లా కోర్టు సముదాయం నిర్మాణం గద్వాల జిల్లా అభివృద్ధి చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.

జిల్లా కేంద్రం విస్తరిస్తున్న నేపథ్యంలో న్యూ గద్వాల ప్రాంతం భవిష్యత్‌లో పరిపాలన, విద్య, న్యాయం, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారే అవకాశాలు ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఆధునిక సదుపాయాలతో కూడిన జిల్లా కోర్టు సముదాయం త్వరితగతిన నిర్మాణం పూర్తి కావాలని,ఇది కేవలం ఒక భవనం కాదు గద్వాల జిల్లా భవిష్యత్ అభివృద్ధికి పునాది రాయి అని వారు పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అడ్మిషన్ డ్రైవ్

అలంపూర్ జూన్ 11 (వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ పదవ తరగతి పాసైన విద్యార్థులను అడ్మిషన్లు చేస్తూ ప్రభుత్వ కళాశాలల యొక్క కార్యక్రమాలను వివరిస్తూ అడ్మిషన్ పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి రాజు, ఎస్ సుధారాణి, రామచంద్రయ్య, రఘువీర్ కుమార్, ఎన్ రాముడు, వెంకటరాణి పాల్గొన్నారు.

అనంతపురం గుట్టలు వద్దు.. పట్టణంలోనే కోర్టు కావాలి

- జిల్లా కలెక్టర్‌కు బీజేపీ వినతి

గద్వాల జూన్ 11 (వుదయం బ్యూరో)



జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు సముదాయాన్ని అనంతపురం గుట్టల వద్ద నిర్మించకుండా, ప్రజలకు అందుబాటులో ఉండే గద్వాల పట్టణ సమీపంలో ఏర్పాటు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ, జిల్లా కోర్టు ప్రజలకు సులభంగా చేరుకునే ప్రాంతంలో ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రస్తుతం ప్రతిపాదిత అనంతపురం గుట్టల ప్రాంతం పట్టణానికి సుమారు 9 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో పాటు భూసమీకరణ, గుట్టల తొలగింపు, లెవెలింగ్ పనుల కోసం అదనంగా రూ 19 కోట్ల భారీ ప్రజాధనం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో జిల్లా కోర్టు నిర్మాణానికి ఆర్డీవో కార్యాలయం పరిసర ప్రాంతం లేదా కేఎల్ఐ అతిథి గృహం (గెస్ట్ హౌస్) సమీపంలోని ప్రభుత్వ స్థలం వంటి ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని బీజేపీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కోర్టు సముదాయం నిర్మాణాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే అది ప్రజా ప్రయోజనాలు, అందుబాటు, రక్షణ వంటి విషయాలను దృష్టిలో ఉంచుకుని గద్వాల పట్టణ సమీపంలోనే ఏర్పాటు చేయాలన్నదే భారతీయ జనతా పార్టీ డిమాండ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్,కౌన్సిలర్లు, బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, లాయర్లు పాల్గొన్నారు.

ముదురుతున్న 'టీఆర్ఎస్' టైటిల్ వార్..

- రంగంలోకి మరో పార్టీ

వికారాబాద్ జూన్ 11 (వుదయం బ్యూరో)

ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. 'TRS' టైటిల్ వార్ కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది.ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి (BRS) కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'TRS' అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది.అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 'TRS' పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'TRS' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా 'TRS' పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది..

ముచ్చోనిపల్లి రిజర్వాయర్ వద్ద యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

-అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

గట్టు జూన్ 11 (వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పరిధిలోని ముచ్చోనిపల్లి రిజర్వాయర్, 109 ప్యాకేజీ అలుగు వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రాత్రింబవళ్లు అనధికారికంగా మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. ప్రభుత్వ సంపదను కొల్లగొడుతూ కొందరు వ్యక్తులు యథేచ్ఛగా సాగిస్తున్న ఈ అక్రమ దందాపై స్థానిక ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.స్పందించని స్థానిక యంత్రాంగం:ఈ అక్రమ మట్టి రవాణాపై గద్వాల ఆర్డీఓ, గట్టు తహసిల్దార్, గట్టు ఎస్ఐ. లకు స్థానికులు పూర్తి సమాచారాన్ని అందించారు. అక్రమ తవ్వకాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను వాట్సాప్ ద్వారా అధికారులందరికీ పంపినప్పటికీ, వారు చూసిచూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు అందినా క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో, ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ మట్టి తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని, నిబంధనలను ఉల్లంఘించి తవ్వకాలు జరుపుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముచ్చోనిపల్లి గ్రామస్తులు, పరిసర ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కల్పించాలి

- జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మకు
- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ వినతి

గద్వాల జూన్ 11(వుదయం ప్రతినిధి)

జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 202627 విద్యా సంవత్సరాలలో ఫ్రీ విద్య కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టి డబ్ల్యూ జె ఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు బి. గిరిబాబు డిమాండ్ చేశారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మను కలిసి జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 202627 విద్యా సంవత్సరాలలో ఫ్రీ విద్య కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అనేక మంది జర్నలిస్టులకు ఎలాంటి వేతనాలు లేకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జర్నలిస్టులు వేతనాలు లేక నెలవారీ ఆదాయం లేక వారి పిల్లలను చదివించు కోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల ఫీజులు కట్టలేక పోతున్నారని, ఈ పరిస్థితిలో జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఫ్రీ విద్యను కల్పించాలని వారు విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రాయితీలు అమలు చేయాల ని కోరారు. రాబోయే 202627 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అమలయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు, కార్యదర్శి నాగరాజు, మొహెద్. ముకుంద రావు, మహేష్,కృష్ణ,బలరాం,పరమేశ్వర నాయుడు, విజయ్, సుదర్శన్ గౌడ్, వీరన్న, తీర్థ చారి, యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.